మోహన్‌నగర్ చిత్తారమ్మ ఆలయంలో అమ్మవారు

నేడే బోనాల జాతర

సోమవారం ఫలహారం బండి ఊరేగింపు

ఎల్బీనగర్, ఆగస్టు 10 : కొత్తపేట డివిజన్‌లోని కొత్తపేట ప్రసన్న మహాంకాళి, మోహన్‌నగర్ చిత్తారమ్మ, పోచమ్మ ఆలయాల్లో ఆదివారం బోనాలు నిర్వహిస్తున్నారు. ఉత్సవాల ఏర్పాట్లు పూర్తయ్యాయని ఆలయ కమిటీ అధ్యక్షుడు ధన్‌రాజ్, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ తెలిపారు. అతి పురాతన మోహన్‌నగర్ చిత్తారమ్మ ఆలయంలో బోనాలు ఘనంగా జరుగుతాయని తెలిపారు. ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడంతో పాటుగా గ్రామంలో విద్యుత్ దీపాల అలంకరణ, మైక్ సిస్టం ఏర్పాటు చేశామన్నారు. ఆదివారం ఉదయం చిత్తారమ్మ అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం, అలంకరణ అనంతరం భక్తులకు దర్శనం, బోనాల సమర్పణ ఉంటుందని వారు తెలిపారు. సోమవారం ఫలహారం బండి ఊరేగింపు నిర్వహిస్తామన్నారు.



గుర్రంగూడ ఆదిత్యనగర్‌లో పూజలు చేస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

అమ్మవారు చల్లగా చూడాలి

బడంగ్‌పేట, ఆగస్టు10 : బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గుర్రంగూడ ఆదిత్యనగర్‌లో శ్రీశ్రీశ్రీ శక్తి పోచమ్మ ఆలయ ప్రారంభోత్సవం, విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి విచ్చేసి ప్రారంభించారు. పూజలు చేసిన అనంతరం ఆలయ కమిటీ సభ్యులు సబితా ఇంద్రారెడ్డిని సన్మానించారు. అమ్మవారు దయతో ప్రజలను చల్లగా చూడాలని ఎమ్మెల్యే అన్నారు. వర్షకాలంలో వ్యాధుల బారినపడకుండా అమ్మవారు కాపాడాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ అధ్యక్షుడు రామిడి రాంరెడ్డి, కార్పొరేటర్ ఏనుగు రాంరెడ్డి, బోయపల్లి దీపిక శేఖర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సంరెడ్డి వెంకట్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ గుర్రం సాయి కిరణ్‌రెడ్డి, మాజీ వార్డు సభ్యులు పుట్టగల్ల రవి, సంజీవ,సత్తిరెడ్డి, జంగయ్య పాల్గొన్నారు

పోచమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ

చంపాపేట, ఆగస్టు 10 : కర్మన్‌ఘాట్ క్రాంతి క్లబ్ ఆవరణలో నల్లపోచమ్మ అమ్మవారి ఆలయ పునర్నిర్మాణం చేపట్టాలనే ఆశయం నెరవేరకుండానే వ్యవస్థాపక మాజీ చైర్మన్ ఎరుకల కృష్ణగౌడ్ అనారోగ్యంతో మృతి చెందాడు. తన కుమారుడు ఎరుకల విశ్వనాథ్ గౌడ్ ముందుకొచ్చి కొందరు దాతల సహకారంతో నిర్మాణం పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేశాడు. ఆలయంలో అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్ఠింప చేసేందుకు వారం రోజులుగా అమ్మవారి విగ్రహానికి వేద బ్రాహ్మణోత్తములచే పూజలు చేయిస్తున్నారు. శనివారం ఆలయ ప్రారంభానికి ముందు ఆలయంలో అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్ఠించి, ఆలయ ముఖద్వారం ఎదుట ధ్వజ స్తంభ సంప్రోక్షణ చేశారు. సాయంత్రం మేళవాయిద్యాల నడుమ అమ్మవారి ఆలయ ప్రారంభోత్సవం చేపట్టారు. ముఖ్యఅతిథిగా బడంగ్‌పేట్ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి హాజరై పూజలు చేశారు. కార్యక్రమంలో కర్మన్‌ఘాట్, పరిసర కాలనీల ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

కర్మన్‌ఘాట్ పోచమ్మ ఆలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న బడంగ్‌పేట్ మేయర్ చిగురింత పారిజా నర్సింహా రెడ్డి

ప్రత్యంగిరా ఆలయ ఆర్చ్‌కు విద్యుత్ దీపాలంకరణ

ఆర్కేపురం, ఆగస్టు 10 : ఆర్కేపురంలోని కుర్తాళ పీఠం శ్రీ ప్రత్యంగిరా పరమేశ్వరీ దేవాలయ ఆర్చ్ దీపాలంకరణను కాంగ్రెస్ సీనియర్‌నాయకులు చిలుక ఉపేందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. 15 ఏండ్ల క్రితం నిర్మించిన కుర్తాల పీఠం శ్రీ ప్రత్యంగిరా పరమేశ్వరీ దేవాలయ ఆర్చ్‌తో ఆర్కేపురం కాలనీకి మంచి గుర్తింపు వచ్చిందన్నారు. కార్యక్రమంలో దేవాలయ సెక్రటరీ మునిపల్లె శ్రీనివాస్, కాలనీ ప్రతినిధులు శ్రీరామరావు, శ్రీ వెంకటేశ్వర్లు, ఏకే రెడ్డి, శ్రీశైలం, సంతోష్, విట్టల్‌శర్మ, విప్లవ, అరుణ, హేమ పాల్గొన్నారు.

గో సంరక్షణ అందరి బాధ్యత

గోభక్తుల ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన ప్రతినిధులు

సైదాబాద్, ఆగస్టు 10 : గోవులను సంరక్షించాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని ఆర్ఎస్ఎస్ అఖిల భారతీయ గోసేవ ప్రముఖ్ అజిత్ అన్నారు. సైదాబాద్ లక్ష్మీనగర్ కాలనీలో శనివారం గో భక్తుల ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ.. రసాయన ఎరువులు, పురుగు మందులతో చేస్తున్న వ్యవసాయంతో భూసారం కోల్పోయిందన్నారు. ఆరోగ్యం కూడా దెబ్బతింటుదన్నారు. గోవులు, భూమి, పర్యావరణాన్ని కాపాడాలని కోరుతూ.. బాలకృష్ణ గురుస్వామి కాశ్మీరు నుంచి కన్యాకుమారి వరకు గో రక్ష మహాపాదయాత్ర చేస్తున్న నేపథ్యంలో జయప్రదం చేయాలని ఆకాంక్షించారు. బాలకృష్ణ గురుస్వామి మాట్లాడుతూ.. గోవును జాతీయ ప్రాణిగా ప్రకటించాలని, గో ఆధారిత వ్యవసాయం పాధాన్యత వివరిస్తూ ఆరు నెలల పాటు మహాపాద యాత్ర కొనసాగిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గోసేవ నాయకులు నావల్ కిశోర్, నాయకులు ఆకుతోట రామారావు, శ్రీనాథ్, జిగ్నేష్ దోషి, గోవర్ధన్ రెడ్డి, బుర్రా ప్రవీణ్‌రెడ్డి, విజయ, లోకేశ్, మల్లేశ్‌గౌడ్, సంతోష్ పాల్గొన్నారు.

పరిశుభ్రత పాటించాలి

సైదాబాద్ డివిజన్ పరిధిలోని రెవెన్యూ బోర్డు కాలనీలో శనివారం నిర్వహించిన స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమానికి కార్పొరేటర్ కొత్తకాపు అరుణ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. కాలనీల్లో పరిశుభ్రత, పచ్చదనం కాపాడాల్సిన బాధ్యత కాలనీవాసులందరిపై ఉందన్నారు. సమస్యలను పరిష్కరించటానికి జీహెచ్ఎంసీ సిబ్బంది చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అధికారులు, సిబ్బంది, కాలనీవాసులు పాల్గొన్నారు.

- సైదాబాద్

రోడ్డుపై బైఠాయించి నిరసన తెలుపుతున్న మన్సూరాబాద్ కార్పొరేటర్ నర్సింహారెడ్డి

దుకాణాలను తొలగించాలి

మన్సూరాబాద్, ఆగస్టు 10: జాతీయ రహదారిని ఆక్రమించి ఏర్పాటు చేసిన దుకాణాలను తొలగించాలని మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి కోరారు. చింతలకుంట అండర్‌పాస్ రోడ్డు, సరస్వతి నగర్‌కు వెళ్లే మార్గంలో ఉన్న దర్గా వద్ద జాతీయ రహదారిపై కొందరు దుకాణాలు ఏర్పాటు చేయడంతో ట్రాఫిక్ సమస్యలు ఎదురవుతున్నాయని కాలనీవాసులు చేసిన ఫిర్యాదుల మేరకు శనివారం కార్పొరేటర్ పర్యటించారు. రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. కార్పొరేటర్ మాట్లాడుతూ.. 25 కాలనీలకు రాకపోకలు సాగించే మార్గంలో దర్గా స్థలంగా పేర్కొంటూ రోడ్డును ఆక్రమించి వ్యాపారాలు చేస్తున్నారన్నారు. ఆక్రమణలను తొలగించకపోతే కాలనీలవాసులతో కలిసి ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ధర్మారావు, మురళీగౌడ్, సతీశ్ కుమార్, సత్యప్రియ, వెంకటరమణ, ప్రవీణ్, వెంకటేశ్, జగన్, నర్సింహ గౌడ్, విజయభాస్కర్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు మార్గదర్శకులు

కందుకూరు, ఆగస్టు 10 : ఉపాధ్యాయులు మార్గదర్శకులు అని బాచుపల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో విధులను నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు రామక్రిష్ణరెడ్డి, వాణిశ్రీ, ధనలక్ష్మి, రాజేశ్వర్, గోపాల్‌కు ఆత్మీయ బదిలీ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారిని శాలువా, పూల దండలతో సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు, పదవీ విరమణ తప్పవని పేర్కొన్నారు. విద్యార్థులను సన్మార్గంలో నడిపించడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని చెప్పారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, మధు, జంగయ్య, రమేశ్, సూర్యప్రభ, మల్లికార్జున్, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అభివృద్ధికి ప్రభుత్వం కృషి

కందుకూరు : అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. రంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ పీసీసీ నాయకులు ఏనుగు జంగారెడ్డితో నేదునూరు కాంగ్రెస్ నాయకుడు రాకేశ్‌గౌడ్ ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. మంత్రి మాట్లాడుతూ..అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రభుత్వం పనిచేస్తున్నట్లు తెలిపారు. అనంతరం పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మత్స్యకారుల అభివృద్ధికి కృషి చేయాలి

మత్స్యకారుల అభివృద్ధికి కృషి చేయాలని ఆ సంఘం నాయకులు కోరారు. రంగారెడ్డి జిల్లా మత్స్య పారిశ్రామిక ఏడీ నర్సింహరావును కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, సమస్యలను వివరించారు.నాణ్యమైన చేపపిల్లలను అందజేయాలని కోరారు. వలలు, మోపెడ్‌ను అందజేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు లింగం ముదిరాజ్, వెంకటేశ్ ముదిరాజ్, ఎర్ల ఉదయ్ ముదిరాజ్, ఢిల్లీ శ్రీధర్ ముదిరాజ్, బాలక్రిష్ణా ముదిరాజ్, శ్రీనివాస్ ముదిరాజ్, కృష్ణాముదిరాజ్, సత్తయ్య ముదిరాజ్, క్రిష్ణ య్య ముదిరాజ్, రాజు ముదిరాజ్, సుదర్శన్ ముదిరాజ్, రవీందర్ ముదిరాజ్ పాల్గొన్నారు.

- కందుకూరు

యోగాతో మానసిక ప్రశాంతత

యోగా చేద్దాం రండి.. కార్యక్రమంలో పాల్గొన్న ఇస్మాయిల్ గురూజీ

ఆర్కేపురం, ఆగస్టు 10 : గురు నిలయం ఆధ్వర్యంలో శ్రీ షిరిడి సాయి అష్టంగా నిత్య యోగ సాధన కార్యక్రమాన్ని ప్రారంభించినప్పటి నుంచి విశేషమైనటువంటి స్పందన లభిస్తుందని ప్రముఖ యోగ గురువు స్వధర్మ యోగి శ్రీ ఇస్మాయిల్ గురూజీ అన్నారు. నిత్య యోగ సాధన కేంద్రంలో ప్రతి రోజు యోగా చేద్దాం రండి మాతో కలవండి అనే కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రకరకాల మానసిక శారీరక ఆధ్మాత్మిక అనారోగ్యాల నుంచి బయటపడడానికి పూర్వకాలం రుషులు మనకు అందించిన యోగ విద్య చాలా ఉపయోగపడుతుందన్నారు. లోటస్ ల్యాబ్ పబ్లిక్ స్కూల్‌లో ప్రతి రోజు ఉదయం 5 నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఈ నిత్య యోగ సాధన నిర్వహిస్తున్నామని చెప్పారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రజలకు ఆన్‌లైన్ ద్వారా ప్రతి రోజు ఉదయం 6 : 30 నుంచి 7:30 గంటల వరకు ఉంటుందని చెప్పారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బూర మల్సూర్ గౌడ్, ప్రభాకర్ రెడ్డి, కవిత రెడ్డి, మంజుల రెడ్డి ఉన్నారు.

ఎస్సీ వర్గీకరణను హర్షిస్తూ..

అంబేద్కర్ విగ్రహం, మందకృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి రాంచందర్, బీజేపీ రాష్ట్ర నాయకుడు మధుసూదన్‌రెడ్డి

మలక్‌పేట, ఆగస్టు 10 : ఎస్సీ వర్గీకరణను సమర్థిస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును హర్షిస్తూ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి మైలపాక రాంచందర్ ఆధ్వర్యంలో శనివారం మూసారాంబాగ్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం, మందకృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బీజేపీ రాష్ట్ర నాయకుడు బి.మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ..30 ఏండ్లు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో చేసిన పోరాటానికి కేంద్రం చేసిన కృషి ఫలించిందన్నారు. మందకృష్ణ మాదిగ 13న నగరానికి రానున్న నేపథ్యంలో ఘనస్వాగతం పలకడానికి మాదిగలు తరలి రావాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఏర్పుల విష్ణు మాదిగ, నాయకులు బి.చంద్రయ్య, మైలపాక రాంచందర్, జిమ్మడి నాగయ్య, కొయ్యడ వెంకటేశ్, నాగరాజు, యాదగిరి, దేవలపల్లి శ్రీనివాస్,సంపత్ మాదిగ, నవీన్, నర్సింగరావు, కల్వకుంట్ల రమేశ్, మహిళా నాయకురాలు తులసి, జగదాంబ పాల్గొన్నారు.

ఆర్కేపురం : పరీక్షలు చేయించుకున్న కాలనీ వాసులు

బడంగ్‌పేట : మందులు ఇస్తున్న నర్సింహారెడ్డి, డాక్టర్ అనితారెడ్డి

వైద్య శిబిరానికి విశేషస్పందన

ఆర్కేపురం, ఆగస్టు 10 : ఉచిత వైద్య శిబిరాలను కాలనీ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఇన్‌కం ట్యాక్స్ సొసైటీ ప్రతినిధులు రమేశ్‌బాబు, రాజేశ్రీ రామారావు, వెంకటేశ్వర్లు, అన్నపూర్ణ అన్నారు. శనివారం ఇన్‌కమ్ ట్యాక్స్ కాలనీ సొసైటీ ఆధ్వర్యంలో కేర్ హాస్పిటల్ సౌజన్యంతో రెండు రోజుల పాటు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.

మొదటి రోజు 100 మందికి పరీక్షలు చేశారు. నేడు శిబిరంలో బీపీ, ఈసీజీ, టూ డీ ఈకో, జనరల్ ఫిజీషియన్ సలహాలు, డెంటల్, కంటి పరీక్షలతో పాటు బాడీ వెల్నెస్ క్యాంపు అందుబాటులో ఉంటాయని తెలిపారు.

బడంగ్‌పేట : మహేశ్వరం మండల పరిధిలోని చిన్నతుప్రాన్‌లో ఆర్ట్ ఫౌండేషన్ సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి పట్టణ ఆర్థిక, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి, మాజీ జడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితా రెడ్డి విచ్చేసి శిబిరాన్ని ప్రారంభించారు. అవసరమైన ముందులు అందజేశారు. కార్యక్రమంలో యాదయ్య రాజు, రాఘవేందర్, ఆర్ట్ ఫౌండేషన్ నాయకులు పాల్గొన్నారు.

వైద్యం వికటించి వ్యక్తి మృతి

బంధువుల ఆరోపణ.. ఆందోళన

బడంగ్‌పేట, ఆగస్టు 10 : వైద్యం వికటించి ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన మీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. జిల్లెలగూడ మంద మల్లమ్మ చౌరస్తా సమీపంలో ఉన్న విశ్వాస్ హాస్పిటల్‌లో సుందర్‌రావు రెండు రోజుల క్రితం కిడ్నీలో స్టోన్ వచ్చిందని చేరారు. లేజర్ వైద్యం చేయగా.. అది వికటించి మృతి చెందిన్నట్లు బంధువులు ఆరోపించారు. వైద్యుల నిర్లక్ష్యం కారణంగా మరణించాడని మృతుడి కుటుంబ సభ్యులు దవాఖాన ఎదుట ఆందోళనకు దిగారు. న్యాయం జరిగే వరకు ఇక్కడి నుంచి పోయేది లేదని భీష్మించారు. విషయం తెలుసుకున్న మీర్‌పేట పోలీసులు ఆసుపత్రి యజమాన్యంతో మాట్లాడారు. మృతుడి బంధువులు ఆందోళన విరమించి..మృతదేహాన్ని తీసుకువెళ్లారు. ఈ విషయంపై సీఐ నాగరాజును వివరణ కోరగా.. వ్యక్తి మృతి చెందిన మాట వాస్తవమే అన్నారు. మృతుడి బంధువులు ఎవరు కూడా ఫిర్యాదు చేయలేదన్నారు.

ఇన్‌స్పెక్టర్, ఎస్సై బదిలీ

ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్సై జయంత్

మలక్‌పేట, ఆగస్టు 10 : మలక్‌పేట ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో సైఫాబాద్ పీఎస్‌లో డీఐగా పని చేస్తున్న పిడమర్తి నరేశ్ ఇన్‌స్పెక్టర్‌గా బదిలీపై వచ్చారు. ఆదివారం శ్రీనివాస్ రిలీవ్ అవుతుండటంతో ఆయన స్థానంలో మలక్‌పేట ఇన్‌స్పెక్టర్‌గా నరేశ్ బాధ్యతలు చేపట్టనున్నారు. అదేవిధంగా మలక్‌పేట ఎస్సై బైరగోని జయంత్ కూడా బదిలీ అవగా, ఎస్‌బీలో ఎస్సైగా పనిచేస్తున్న కె.సంజీవ రెడ్డి మలక్‌పేటకు బదిలీపై రానున్నారు. అయితే బదిలీ అయిన ఇద్దరిని సీసీఎస్ డీడీలో రిపోర్ట్ చేయాలని ఆదేశించారు.

ఆకట్టుకున్న సుప్రభాతం నాటకం

రవీంద్రభారతి,ఆగస్టు10 : తెలంగాణ భాషా సాంస్కృతిక, తెలుగు వెలుగు సాంస్కృతి సంస్థ సౌజన్యంతో రవి అండ్ రవి అసోసియేషన్ ఆధ్వర్యంలో అసోసియేషన్ 15వ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రవి, నటుడు మాడ్గుల వెంకట కృష్ణమోహన్ రచించిన సుప్రభాతం పుస్తకవిష్కరణ, సుప్రభాతం సాంఘిక నాటిక 1232 ప్రదర్శన రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ, సాహితివేత్త ఓలేటి పార్వతీశం విచ్చేసి పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఐరేని రమేశ్, కవి నాళేశ్వరం శంకరం, రామాయణం సత్యనారాయణ, గోవింద సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యదర్శిగా ప్రవీణ్

ఆర్కేపురం : బీజేపీ రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యదర్శిగా సరూర్‌నగర్ డివిజన్‌కు చెందిన బాణాల ప్రవీణ్ నియమితులయ్యారు. బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు శ్రీధర్ ఉత్తర్వులు జారీ చేసి నియామక పత్రం అందజేశారు. ప్రవీణ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతామని చెప్పారు. తన నియామకానికి సహకరించిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధీరజ్‌రెడ్డి, కార్పొరేటర్ రాధాకు కృతజ్ఞతలు తెలిపారు.

సిలివేరు శ్వేతకు డాక్టరేట్

రామన్నపేట, ఆగస్టు 10 : వెల్లంకి గ్రామానికి చెందిన సిలివేరు శ్వేత ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగంలో 'లా పవర్ సర్క్యూట్స్ ఫర్ ఎంబెడెడ్ అండ్ వీఎల్ఎస్ఐ అప్లికేషన్స్' అంశంపై పరిశోధన పూర్తి చేయడంతో ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ అందుకున్నారు. ప్రొఫెసర్ నూక శివశంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో పరిశోధన చేశారు. ఈ పరిశోధన అంశం ప్రపంచంలో అత్యంత ప్రతిష్టాత్మక సైంటిఫిక్ జర్నల్స్ స్కూపస్, ఎస్‌సీఐలో కూడా ప్రచురితమైంది. ప్రస్తుతం ఇబ్రహీంపట్నంలోని సీవీఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా పలువురు ఆమెను అభినందించారు.

కూచిపూడి కళాకేత్రం వార్షికోత్సవాలు

రవీంద్రభారతి : కూచిపూడి కళా కేత్రం కూచిపూడి సాంస్కృతిక సంస్థ 2వ వార్షికోత్సవ వేడుకలు శనివారం రవీంద్రభారతిలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూచిపూడి నాట్యగురువు డా.పశుమర్తి శేషుబాబు, నాట్యగురువు హిందుమతి,కూచిపూడి కళాకేత్రం నిర్వాహకురాలు వసుధ విచ్చేసి వార్షికోత్సవాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏబీసీ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు లలితరావు పాల్గొన్నారు.

నటి లావణ్య త్రిపాఠి సందడి

శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ప్రముఖ నటి లావణ్య త్రిపాఠి శనివారం సందడి చేసింది. వివేకానందనగర్ డివిజన్‌లోని జాతీయ రహదారి పై ఏర్పాటు చేసిన నారాయణీ సిల్క్ షోరూమ్‌ను నిర్వాహకులతో కలిసి లావణ్య త్రిపాఠి ప్రారంభించారు. అనంతరం అభిమానులతో సెల్ఫీలు దిగి సందడి చేశారు. సంప్రదాయ వస్త్ర ధారణతో మన సంస్కృతి మరింత ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు.

– మియాపూర్, ఆగస్టు 10

PUBLIC NOTICE

This is to inform the general public that **Peddigari Vijaya Laxmi** is the owner of Flat No. 101, Ground Floor, H.No. 9-6-323/101, Builtup Area 540 Sft. with an undivided share of Land admeasuring 23 Sq.yds. out of 400 Sq.yds., Sri Rama Residency, situated at Sultanvalva Village, Saroornagar Mandal, Ranga Reddy District who acquired the same vide Registered Sale Deed No. 15567/2019, Dated 09-09-2019. **Peddigari Vijaya Laxmi has expired on 05-12-2022, leaving behind Peddigari Anjaneyulu, Peddigari Nikhil and Peddigari Shriya (Minor Aged 16 years) as his legal heirs.**

Whoever has got any claims or rights over the above mentioned property, please Contact: J.Sivanesan, Advocate, Contact No. 9393099915 within 10 days from date of publication of this notice.

PUBLIC NOTICE

General Public hereby informed that my client **Smt. R.Sreelaxmi, W/o. Late D.Rama Krishna Rao,** Aged about 73 years, Occ: Retd. Employee, R/o. H.No.1-8-127, Ganeshpuri Colony, Kothapet, R.R. District is the absolute owner and possessor of the Schedule Property having acquired by way of inheritance through her husband **Late D.Rama Krishna Rao.** The Original Sale Deed bearing Doc.No. 3043 of 1978, Dated 01-08-1978 Registered in the Office of Joint Sub-Registrar I, District Registrar is lost. Hence, my client Registered FIR vide Crime No. 590 of 2024 with Station House Officer, Chaithanyapuri Police Station.

The General Public is hereby cautioned not to entertain any kind of Transaction with anyone even if the above said Original Sale Deed is produced as my client alone is the absolute owner and possessor of the Schedule Property. Hence this Caution Notice.

SCHEDULE OF PROPERTY

All that the Residential House bearing H.No. 1-8-127, admeasuring 298 Sq.yds. in Survey No. 210, situated at Ganeshpuri Colony, Kothapet, R.R. District and bounded as under: NORTH: Plot No. 3-M, SOUTH: Plot No. 1-M, EAST: Plot No. 5-M, WEST: Road.

M/s MITTAPALLY SRINIVAS, Advocate
2-41, Chamber No. 205,
Arundhati Apartment, Sai Nagar,
Chaitanyapuri, Dilsukhnagar,
Hyderabad-500 060,
Tel: No: 9989047729.